క్లుప్తంగా

సినీ ఆర్టిస్ట్ విజయ్ మృతి

చందంపేట : నేరెడుగొమ్ము మండల కేంద్రం లోని తిమ్మాపురం గ్రామపరిధిలోని చెంచుకాల నీకి చెందిన జెల్ల విజయ్(53) కొన్ని రోజులు అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. విజయ్ సుమారుగా 20సినిమాలు, నాలుగు సీరియల్స్‌లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించాడు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు.

'సీసీఐ'లోనే పత్తిని విక్రయించాలి

గుర్రంపోడు : రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రంలో తమ పత్తిని విక్రయించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని మండల వ్యవసాయాధికారి కె.మాధవరెడ్డి గురువారం ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. కనీస మద్దతు ధర రూ.7521 కంటె తక్కువకు పత్తిని విక్రయించొద్దని కోరారు. పత్తిలో తేమశాతం 8నుంచి 12ఉండేలా చూసుకోవాలన్నారు. మండల రైతులు మల్లేపల్లి సీసీఐ కేంద్రంలో పత్తిని విక్రయించుకోవాలని కోరారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

కొండమల్లేపల్లి : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సన్న రకం ధాన్యానికి మార్కెట్ ధరతో పాటు రూ.500 బోనస్‌గా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

దేవరకొండ : పట్టణంలోని ముత్యాలమ్మ బజారులో గురువారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నేతాల వెంకటేష్ యాదవ్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి జల్దా గీతారాణి, చిలక రాజు, బిక్కు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీల్లో రాజకీయ జోక్యం తగదు

పెద్దఅడిశర్లపల్లి : ఇందిరమ్మ కమిటీ ఎంపికలో రాజకీయ జోక్యం తగదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. గురువారం మండలంలోని పుట్టంగండి గ్రామంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కార్యదర్శిగా చందూనాయక్, సభ్యులుగా శంకర్, రామకోటి, అంజయ్య, వెంకటరాములను ఎన్నుకున్నారు.

గాదరి కిశోర్ వ్యాఖ్యలు హేయం

వేములపల్లి(మాడ్గులపల్లి) : నల్లగొండ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ చేసిన వ్యాఖ్యలు హేయమైనవని మాడ్గులపల్లి మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంకోసారి మంత్రి కోమటిరెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

ఆర్థికసాయం అందజేత

మిర్యాలగూడ : మండలంలోని అవంతీపురం గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ నాగయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గురువారం గ్రామానికి చేరుకొని నాగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి రూ.1లక్ష ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

కందుల వేలంపాట

డిండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ విత్తనోత్పత్తి కేంద్రంలో గురువారం నిర్వహించిన కందుల వేలంపాటలో మిర్యాలగూడకు చెందిన కె.శ్రీనివాస్ కందుల వేలంపాట దక్కించుకున్నట్లు ఏఓ రామలింగేశ్వర్‌రావు తెలిపారు. క్వింటాలుకు రూ.7560 చొప్పున 67 క్వింటాళ్ల కందులను శ్రీనివాస్ వేలంపాటలో దక్కించుకున్నాడు. కార్యక్రమంలో ఏఓలు రామలింగేశ్వర్‌రావు, వెంకన్న, సీడ్ అధికారి రాంబాబు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

మిర్యాలగూడ టౌన్: పొలం వద్ద బోరు మోటారు ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై కౌలు రైతు మృతిచెందాడు. ఈ ఘటన గురువారం మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలో జరిగింది. రుద్రారం గ్రామానికి చెందిన నల్లగంతుల ఎల్లయ్య(40) అదే గ్రామంలో కొంత భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. గురువారం వరి పొలానికి క్రిమిసంహారక మందు పిచికారీ చేసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో బోరు మోటారును ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. సమీపంలోని రైతులు గమనించి మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ లోకేష్ తెలిపారు.

ప్రభుత్వ భూములపై పట్టింపేది?

- కంపాసాగర్‌లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ, ఎన్నెస్పీ భూములు
- పట్టాలు సైతం చేయించుకున్న పలువురు రైతులు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

త్రిపురారం : గ్రామాల్లో ప్రభుత్వ భూముల అక్రమణల దందా కొనసాగుతోంది. ఎక్కడ ఖాళీ స్థలాలు కనిపిస్తే అక్కడ అక్రమార్కులు వాలిపోతున్నారు. త్రిపురారం మండలంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. కబ్జా చేస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడులతో చర్యలు తీసుకోలేకపోతున్నారు. కంపాసాగర్ గ్రామరెవెన్యూ పరిధిలో అధికంగా ప్రభుత్వ భూమి ఉంది. అయితే గ్రామంలోని కొందరు అక్రమంగా తవ్వకాలు చేసి పట్టాలు చేయించుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొందరు రైతులు తమకున్న కొద్దిపాటి పట్టాను అడ్డు పెట్టుకొని వారి భూములకు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారు.



కంపాసాగర్‌లోని ప్రభుత్వ భూమిలో జేసీబీతో మట్టిని తరలిస్తున్న కబ్జాదారులు

కంపాసాగర్ రెవెన్యూ పరిధిలో నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఉండడంతో ఈ రెవెన్యూ పరిధిలో అధికంగా ఎన్నెస్పీ భూములు ఉన్నాయి. ఈ ఎన్నెస్పీ భూములను సైతం కాల్వల వెంట సమీప పొలాల రైతులు కబ్జాలకు పాల్పడుతున్నారు. గురువారం కంపాసాగర్‌లో 12వ సర్వే నంబర్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వం భూమిలోని ఏనేను తవ్వి మట్టి ఇతరులకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు అక్రమార్కులు. అంతే కాకుండా మట్టి తరలించి అనంతరం ఆ ఏనె భూమిని చదును చేసి కబ్జాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూముల నంబర్లు సర్వే చేసి కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదే విధంగా కలెక్టర్‌కు సైతం ఈ విషయమై ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

అక్రమంగా పట్టా చేయించుకుంటున్నారు



గ్రామంలో అధికంగా ప్రభుత్వ, ఎన్నెస్పీ భూములు ఉన్నాయి. రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. ఏనేను తవ్వి మట్టి అమ్ముకుంటున్నారు. కొద్ది పట్టా భూమిని చూపుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో భూమి లేనివారు రైతుబంధు కోసం పట్టాలు చేసుకున్న వారు ఉన్నారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి.

– మేదరి సైదులు, కంపాసాగర్

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



పాములపాడులో రైతులతో కలిసి పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వేములపల్లి(మాడుగులపల్లి) : ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రతి రైతుకూ పరిహారం అందేలా కృషి చేస్తానని బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆయన మాడుగులపల్లి మండలం పాములపాడులో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు వీడియోకాల్ చేసి జరిగిన పంట నష్టాన్ని చూపించి నష్టపోయిన ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా తగిన పరిహారం అందించాలని కోరారు. ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ నష్టపోయిన రైతులెవ్వరూ అధైర్యపడవద్దన్నారు. వ్యవసాయాధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి సకాలంలో రైతులకు పరిహారం అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి, మిర్యాలగూడ మండలాల వ్యవసాయాధికారులు శివరాంనాయక్, సైదానాయక్, రైతులు తదితరులు ఉన్నారు.

టీచర్లు సమయపాలన పాటించాలి

- డీఈఓ భిక్షపతి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

నకిరేకల్: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) బి.భిక్షపతి సూచించారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపుతూ ఆంగ్లమాధ్యమంలో నాణ్యమైన విద్య నందించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ మేకల నాగయ్య, పాఠశాల హెచ్‌ఎం నర్సింహ, ఉపాధ్యాయులు శ్రీపాది నాగేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

- డీఎస్పీ గిరిబాబు

దేవరకొండ : లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని దేవరకొండ డీఎస్పీ గిరిబాబు అన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన గురువారం స్థానిక లయన్స్ భవన్‌లో క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. వందకి పైగా దాతలు రక్తం ఇవ్వగా వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తాన్ని ఎవరూ తయారు చేయలేరని ఆపదలో సమంజంలో రక్తం అందకం ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గర్భిణీలకు సైతం మొత్తం అందక తల్లి బిడ్డ మరణించిన సంఘటనలు ఉన్నాయన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని లయన్స్ క్లబ్ పోలీసుల సహకారంతో అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ వననీ బిక్షమయ్య, సెక్రటరీ సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్ లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, ఎం జె ఎఫ్ డాక్టర్ పిజే శాంసన్, చీదేళ్ల వెంకటేశ్వర్లు, పగిడిమర్రి శ్రీనివాసులు, తిప్పర్తి రుక్మారెడ్డి, వనం శ్రీనివాసులు, నీల బుచ్చయ్య కుంచకూరి లక్ష్మణ్ కర్నాటి గోవర్ధన్, లకుమారపు మల్లయ్య,దేవరకొండ సీఐ నరసింహులు దేవరకొండ రూరల్ సీఐ సురేష్, కొండపల్లి సిఐ ధనంజయ, నాంపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్సైలు అజ్మీరా రమేష్, కోటేశ్వర్, విల్సన్, వెంకటయ్య ,సతీష్, రాజు, హరి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న యూటీఎఫ్ నాయకులు

చింతపల్లి : వరంగల్ -ఖమ్మం-నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో యూటీఎఫ్ నాయకులు గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటీఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల యాదగిరి మాట్లాడుతూ, ప్రస్తుత ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయుల సమస్యల కొరకు నిరంతరం పనిచేస్తూ, శాసన మండలికే వన్నెతెచ్చిన అల్గుబెల్లి నర్సిరెడ్డికి వేసి గెలిపించాలని, ఓటర్ నమోదు ఆన్లైన్ ద్వారా త్వరితగతిన పూర్తి చేసుకోవాలని వివిధ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డి.సుందరయ్య, ఆనంద్ కుమార్, శ్రీధర్ రావు ఏడుకొండలు, సంధ్యారాణి భాగ్యమ్మ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అభిలాష్ వెంకట్ రెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీపతి వాసవి పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

మిర్యాలగూడ : నిత్యం యోగా ఆసనాలు వేయడం ద్వారా ఒత్తిడిలకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యోగా ప్రధాన గురూజీ చీదళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయంలో నిర్వహించిన తన 60వ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత ఒత్తిడి కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ రెండు గంటలు యోగాకు కేటాయించి ఆయుష్షు పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సైదయ్య, పంతులునాయక్, కోలా సైదులు, వెంకన్న, నాగభూషణం, పైడిమర్రి సురేష్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, మక్లా, భీమ్లా, దశరథ్‌నాయక్, నోటయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

హాలియా : అనుముల మండలంలోని పుల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మనాది పురుషోత్తంయాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పురుషోత్తంయాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. రాముసాయక్, పురుషోత్తం, మనాది శేఖర్, కొట్టి సైదులు, రామకోటి, రావుల శ్రీను, సైదులు, కృష్ణ, ముక్కమాల కోటి, ఉదుత శంకర్, నాగరాజు, బందారి సైదులు, ఉమేష్ తదితరులు ఉన్నారు.

హాలియా : పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన పులుగు కన్నమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడింది. వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతుండడంతో విషయం తెలుసుకున్న ఎన్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు గురువారం ఆమె నివాసానికి వెళ్లి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. బండి కిరణ్, అన్నెబోయిన సురేష్, చిట్టిమల్ల శివ, కేసాని రాజేష్, యాదగిరి, మంగమ్మ ఉన్నారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

గుర్రంపోడు: రైతులు.. దళారులకు ధాన్యం అమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకొని మద్దతు ధర పొందాలని జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్ఓ) వి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గుర్రంపోడు మండలం కోయగూరవానిబావి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడుకు రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300 మద్దతు ధర నిర్ణయించిందన్నారు. కేంద్రంలో రైతులకు ఇబ్బంది లేకుండా తేమ యంత్రాలు, తూకం మిషన్‌లు, గోనె సంచులు అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం కొప్పోలు, చామలేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మంజుల, ఏఓ ఎ.మాధవరెడ్డి, డీటీఎస్ సైదులు గౌడ్, ఏపీఓ ఎ.యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరసన సభను జయప్రదం చేయాలి



సమావేశంలో అభివాదం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సమితి, మాల మహానాడు నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ నవంబర్ 24వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించబోయే నిరసన సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సమితి రాష్ట్ర కోకన్వీనర్ తాళ్లపల్లి రవి, మాల మహానాడు జాతీయ నాయకుడు ముండ్లగిరి కాంతయ్య పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపులో జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సమితి కన్వీనర్లు, కో కన్వీనర్లను ఎన్నుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్‌గా నామ అశోక్, కోకన్వీనర్‌గా ఎలిజాల ఏడుకొండలు, పట్టణ కన్వీనర్లుగా మర్రి జోజి, తాళ్లపల్లి నాగయ్య, కొడిరెక్క రవి, మిర్యాలగూడ మండల కన్వీనర్లుగా పల్లా వీరయ్య, సత్రశాల కృష్ణయ్య, ముదుసు పుల్ల య్య, దామరచర్ల మండల కన్వీనర్‌గా బైరం దయానంద్, కోకన్వీనర్లుగా బైరం గురువయ్య, సుదర్శన్, వేములపల్లి మండల కన్వీనర్లుగా కొడిరెక్క ప్రవీణ్, మేక జయరాజు, మాడుగులపల్లి మండల కన్వీనర్లుగా జక్కా నాగయ్య, చింతపల్లి కరుణాకర్, అడవిదేవులపల్లి మండల కన్వీనర్లుగా రేగులగడ్డ ఆంజనేయులు, మండల సైదులు, మట్టయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సామాజిక వేత్త డాక్టర్ జాడీ రాజు, నాయకులు మాడుగుల శ్రీను, కోడిరెక్క శౌరీ, గాజుల పున్నమ్మ, జానయ్య, లింగమయ్య, నగేష్, అనిల్, ఎర్రమళ్ల దినేష్, నాగటి జోసఫ్, అద్దంకి రవీందర్, యాదగిరి, గీత, స్వర్ణలత, శోభ, అర్జున్, వేణు, జార్జీ, రవి, ప్రసాద్ ఉన్నారు.

పెండ్లిపాకలను సందర్శించిన ప్రొబేషనరీ అధికారులు



పెండ్లిపాకల గ్రామంలో పర్యటిస్తున్న సివిల్ సర్వీస్ ప్రొబేషనరీ అధికారులు

కొండమల్లేపల్లి : మండలంలోని పెండ్లిపాకల గ్రామాన్ని సివిల్ సర్వీస్ ప్రొబేషనరీ బృందం గురువారం పరిశీలించింది. ఈ సందర్భంగా గ్రామంలో అమలు అవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రొబేషనరీ అధికారులకు డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి వివరించారు. గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలకు వారు సూచించారు. అదేవిధంగా చుట్టుపక్కల ఉన్న పలు తండాలను కూడా ఈ బృందం సందర్శించి పలు అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట ఎంపీడీఓ బాలరాజురెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, మిషన్ భగీరథ అధికారులు, ఏపీఎం.శ్రీనివాస్, ఏపీఓ రామచంద్రనాయక్, పంచాయతీ కార్యదర్శి ధన్‌సింగ్ పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో సివిల్ సర్వీస్ ప్రొబేషనరీ అధికారులు

చింతపల్లి: మండలంలోని జర్పుల తండాలో గురువారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో సివిల్‌సర్వీస్ ప్రొబేషనరీ అధికారులు పాల్గొన్నారు. అధికారులు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు ఆడారు. ప్రొబెషనరీ అధికారులు సుమన్ నాలా, డి.కుడియారసు, దిగ్విజయ్ సింగ్, నివేదన్, పూర్ణిమ సుడెన్, ఎంపీడీఓ సుజాత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుగుణ, పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు జయమ్మ, సరిత, పద్మ, గ్రామ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.

కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

వేములపల్లి : మండలంలోని రావువారిగూడెం చెరువు అలుగు, పాఠశాల స్థలాన్ని కబ్జా చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. గురువారం పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం దాత మాలి అమృతరెడ్డి సర్వే నెం.83లో పాఠశాల భవనం కోసం స్థలం దానంగా ఇచ్చారని, ఇటీవల భూమిని కొనుగోలు చేసిన కాంగ్రెస్ నాయకులు పాఠశాల భవనం కోసం దాతలు ఇచ్చిన స్థలంలోని గ్రామపంచాయతీ బోర్డు, చేతిపంపులు ఉన్నాయని వాటిని ధ్వంసం చేసి దర్జాగా కబ్జా చేశారన్నారు. ఇదేంటని ప్రశ్నించిన స్థానికులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. చెరువు అలుగును కబ్జా చేయడంతో వరద వచ్చినట్లయితే కాలనీవాసులకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు, పోలీసులకు, ప్రజాప్రతినిధులకు తెలియచేసినా ఫలితం లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోని భూమిని గ్రామపంచాయతీకి కేటాయించాలని కోరారు.



మాట్లాడుతున్న రావువారిగూడెం ప్రజలు

బీజేపీకి ఆదరణ పెరుగుతోంది



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఉబ్బపల్లి నాగరాజు

మిర్యాలగూడటౌన్ : తెలంగాణలో బీజేపీకి ఆదరణ పెరుగుతోందని బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఉబ్బపల్లి నాగరాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వనం మధన్‌మోహన్, దళిత మోర్చా రాష్ట్ర నేత రమేష్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని 34, 35 వార్డుల (గాంధీనగర్)లో బీజేపీ సభ్యత్వాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. దేశంలో బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత నరేంద్ర మోదీదేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను పక్కన బెట్టిందని ఆరోపించారు. బీఆర్‌ఎస్– కాంగ్రెస్ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరాజు శివ, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మండల బొట్టు సోములు, బంటు గిరి, మూల రాజిరెడ్డి, ఉబ్బపల్లి నాగరాజు, మండల మహేష్, దైద రాజు, దైద సైదులు, కొండలు, ప్రసాద్, శ్రీను, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

హాలియా : దీపావళి పండుగను పురస్కరించుకుని హాలియా పురపాలిక పారిశుద్ధ్య కార్మిక మహిళలకు గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, హాలియా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాకునూరి నారాయణగౌడ్ సొంత ఖర్చులతో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ సలహాదారు యడవెల్లి నరేందర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ సలహాదారు పిల్లి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్‌యాదవ్, ఆ పార్టీ నాయకులు తక్కెళ్లపల్లి సైదులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో గాడి తప్పిన విద్యారంగం



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్

హాలియా : రాష్ట్రంలో విద్యారంగం గాడి తప్పిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అన్నారు. గురువారం హాలియా పట్టణంలో నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే పేద, మధ్య తరగతి విద్యార్థుల పైచదువులు ఎలా సాధ్యపడుతాయని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్స్, గురుకులాలు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, నాసిరకమైన బియ్యం వండి పెడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, చందు, సాయి, వర్షిత్, నాగరాజు, అనిల్, మనోజ్, నవీన్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ ధర్మాగ్రహ పోస్టర్ ఆవిష్కరణ

కొండమల్లేపల్లి : పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 23న తలపెట్టిన ఉపాధ్యాయ ధర్మాగ్రహ కార్యక్రమ పోస్టర్‌ను గురువారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో టీపీయూఎస్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, అంజాచారి, అంజయ్య, రామ్మూర్తి, వరలక్ష్మి, జ్యోతి, సుకన్య, సైదారాణి, జయమ్మ, సంధ్యాభారతి, బిల్కిస్ తదితరులు పాల్గొన్నారు. 24డివికె501 పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

ఓంకార్‌కు నివాళి

మిర్యాలగూడ అర్బన్ : రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ఎంసీపీఐ (యూ) వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతిని గురువారం స్థానికంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, నాయకులు పోతుగంటి కాశీ, దీరావత్ మోహన్‌నాయక్, జ్యోతి, భరత్, కిరణ్, చంద్రకళ, ఆశీర్వాద, వీర్య, కరుణ, అనసూర్య, సాలమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎంసీపీఐ (యూ) నాయకులు

సంక్షిప్త సమాచారం

పోలీసుల అదుపులో దొంగ

గుర్రంపోడు: మండల కేంద్రంలోని వైన్స్‌లో ఇటీవల చోరీకి పాల్పడ్డ దొంగను పోలీసులు చెన్నైలో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దసరా పండుగ ముందు రోజు రాత్రి వైన్స్ పైకప్పుకు రంధ్రం చేసి రూ.10.80లక్షలు ఎత్తుకెళ్లాడు. సీసీ కెమెరాలు, వేలిముద్రల ఆధారంగా నల్లగొండ ఐడీ పార్టీ పోలీసులు నిందితుడిని చెన్నైలో అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.తిరుపతి, నెల్లూరు ప్రాంతాల్లో నిందితుడు దొంగతనాలు చేశాడని, నెల్లూరులో ఇటుకల బట్టీలో అతడు పనిచేస్తున్నట్లు సమాచారం.

ట్యాంకుల నిర్మాణానికి స్థలం కేటాయించాలని లేఖ

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఐదు తాగునీటి ట్యాంకుల నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్ లేఖ పంపినట్లు మున్సిపల్ డీఈ వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్యాంకుల నిర్మాణానికి అమృత్ 2.0 పథకం కింద నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో, నందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో, ఎన్‌ఎస్పీ క్యాంపులో గల గీతా మందిర్ వద్ద, తాళ్లగడ్డలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ట్యాంకుల నిర్మాణానికి స్థలం కేటాయిచాలని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు. భూమి కేటాయించిన వెంటనే ట్యాంకు నిర్మాణ పనులను చేపడతామని తెలిపారు.

ఏఎమ్మార్పీ పరిశీలన

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పుట్టంగండిలో గల ఏఎమ్మార్పీ ప్రాజెక్టును గురువారం ఢిల్లీ ఆల్ ఇండియా సర్వీస్ అధికారుల బృందం సందర్శించారు. వారికి డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి ప్రాజెక్టు వివరాలను ఏఎమ్మార్పీ అధికారులతో కలిసి వివరించారు. అనంతరం పుట్టంగండి గ్రామ గిరిజనులతో మాట్లాడి గిరిజన సంప్రదాయాల గురించి అధికారులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సర్వీస్ అధికారుల బృందం సభ్యులు పాయల్ మీనా, రష్మీ, అభిషేక్ రంజన్, కునాల్ గురురాని, అఘుతోష్ సాటి, ఎంపీడీఓ చంద్రమౌళి, డీఈ సుధాకర్, ఏపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని జమ్మనకోట తండాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన కృష్ణానాయక్ అక్రమంగా నల్లబెల్లం దాచి ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు గురువారం హైదరాబాద్‌కు చెందిన స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీం లీడర్ ఎస్. బాలరాజు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి 300 కేజీల నల్లబెల్లం, 50 కేజీల పటిక, 10 లీటర్ల నాటుసారా పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ.మూడు లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. నల్లబెల్లాన్ని పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌టీఎఫ్ టీం లీడర్ ప్రదీప్‌రావు అభినందించారు. దాడుల్లో హాలియా ఎక్సైజ్ సీఐ కల్పన, ఎస్‌ఐ సంపత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి

త్రిపురారం : ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ డిమాండ్ చేశారు. గురువారం నిడమనూరు మండలంలోని వల్లభాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 29న జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇరుగంటి శ్రీను, గోవింద్, రమణయ్య, పేరుపాక జానయ్య, శ్రీను, బోలెంపల్లి వెంకన్న, జొన్నలగడ్డ సత్తయ్య, మైసయ్య, ఇరుగంటి అశోక్, ఇరుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.